
బ్యాంకు నోటీసులు చూపిస్తున్న తండావాసులు

డీసీసీబీ నుంచి నిధులు స్వాహా

- నాబార్డు సబ్సిడీ రుణాల పేరిట రైతులను ముంచిన ఘనుడు
- లబోదిబోమంటున్న బాధితులు
- చెరువుకొమ్ముతండాలో ఆలస్యంగా వెలుగులోకి..

నెక్కొండ, జనవరి 23: నాబార్డు నుంచి సబ్సిడీ రుణాలు వస్తున్నాయని నమ్మించి ఫోర్జరీ సంతకాలతో డీసీసీబీ నుంచి రుణాలు తీసుకొని రూ. లక్షల నిధులు స్వాహా చేసిన ఘటన చెన్నారావుపేట మండలంలోని చెరువుకొమ్ము తండాలో వెలుగుచూసింది. తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాలని డీసీసీబీ నెక్కొండ బ్రాంచ్ అధికారులు నోటీసులు జారీ చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. గురువారం సాయంత్రం నెక్కొండ బ్రాంచ్‌కు చేరుకున్న పలువురు బాధితులు తాము రుణాలు తీసుకోలేదని, ఎందుకు చెల్లించాలని బ్యాంకు అధికారులను ప్రశ్నించారు. బాధితుల కథనం ప్రకారం.. నాబార్డు నుంచి సబ్సిడీ రుణాలు ఇప్పిస్తానని చెప్పి చెరువుకొమ్ము తండాకు చెందిన బద్దూనాయక్ సుమారు 150 మంది రైతుల నుంచి ధ్రువీకరణ పత్రాలు సేకరించాడు. పలు గ్రూపులను ఏర్పాటు చేసి డీసీసీబీ నెక్కొండ బ్రాంచ్‌లో జాయింట్ లాయబ్లీటీ గ్రూప్ (జేఎల్జీ) పేరిట 2021లో రుణాలు పొంది లక్షల రూపాయల నిధులు స్వాహా చేశాడు. ఇటీవల రుణాలు చెల్లించాలని బ్యాంకు నుంచి బాధితులకు నోటీసులు వచ్చాయి. కంగుతిన్న వారు తాము రుణాలు పొందలేదని వాపోతున్నారు. బకాయిలు చెల్లించాలని బ్యాంకు అధికారులు తమపై ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితులు శశిధర్‌తోపాటు పలువురు డిమాండ్ చేస్తున్నారు. కాగా, రుణాలు బాకీ ఉన్న గ్రూపు సభ్యులందరికీ నోటీసులు జారీ చేస్తున్నామని డీసీసీబీ మేనేజర్ వినీత తెలిపారు.

వీవోఏలు సమర్థవంతంగా పని చేయాలి

వరంగల్ డీఆర్డీవో కౌసల్యాదేవి

వీవోఏలకు సూచనలు చేస్తున్న కౌసల్యాదేవి

వర్ధన్నపేట, జనవరి 23: మహిళా సంఘాలను మరింతగా బలోపేతం చేసేందుకు వీవోఏలు సమర్థవంతంగా పని చేయాలని వరంగల్ డీఆర్డీవో కౌసల్యాదేవి సూచించారు. మండలకేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో గురువారం వర్ధన్నపేట బ్లాక్ పరిధిలోని పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట మండలాలకు చెందిన వీవోఏలతో సమీక్షించారు. మహిళా సంఘాల వార్షిక గణాంకాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయలన్నారు. రికార్డుల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 25న జిల్లాలోని అన్ని గ్రామాల్లో జరగనున్న జాతీయ ఓటరు దినత్సోవంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు. సమీక్షలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు మునిగాల దయాకర్, అనిత, సరిత, ఏపీఎంలు వేణు, సుధాకర్, కృష్ణ మూర్తి, కిరణ్, అశోక్, పర్వతగిరి, వర్ధన్నపేట, రాయపర్తి మండలాల సీసీలు కొమురయ్య, రమేశ్, పావని, యాదగిరి, రమ, రవీందర్, స్వామి పాల్గొన్నారు.

గృహ హింస, వరకట్న వేధింపు చట్టాలపై అవగాహన

చెన్నారావుపేట, జనవరి 23: మహిళలు గృహ హింస, వరకట్నం వేధింపుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖీ కేంద్రం నిర్వాహకులు తిరుమల, స్వప్న అన్నారు. గురువారం కోనాపురం, అక్కల్‌చెడలోని గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు సఖీ సెంటర్ సేవలపై అవగాహన కల్పించారు. బాధిత మహిళలకు కౌన్సెలింగ్, పోలీస్, న్యాయ, వైద్య సహాయం అందిస్తామని తెలిపారు. సెంటర్లలో తాత్కాలిక వసతి సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ లో పనిచేయుటకు కంప్యూటర్ MS OFFICE, WORD, EXCEL ఆపరేటింగ్ లో డిగ్రీ అర్హతతో తెలుగు & ఇంగ్లీష్ TYPE Writing లో అనుభవం కలిగిన మహిళలు/ పురుష అభ్యర్థులు మరియు ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర :9866160555

NTW-326584

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.

NT-327009-All

LOSS OF PASSPORT

I, KALLEM MOHAMMED S/o. Saleem, R/o H.No. 11-23-1242, Telecom Colony, L.B.Nagar, Warangal City & District, I have lost my original Passport bearing No. E4966294 while travelling in an auto-rickshaw from Pochammamaidan to L.B. Nagar, Warangal. If anyone is found, please inform me above address and Cell: 9490670307.

NTW-000

CHANGE OF NAME

I, SAYEED SHAHEEN SULTANA (Old Name) R/o. H.No.22-7-16, Gouthami Nagar, Doctors Colony-I, Warangal Dist, T. S, have Changed my name from SAYEED SHAHEEN SULTANA to SYEDA SHAHEEN SULTANA (New Name) W/o.SYED FAHEEM.

NTW-6037

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఖానాపురం: భద్రుతండాలో నిరసన తెలుపుతున్న తండావాసులు

వర్ధన్నపేట: దమ్మన్నపేటలో అధికారులతో మాట్లాడుతున్న వారిని అడ్డుకుంటున్న పోలీసులు

చెన్నారావుపేట: ఎమ్మెల్యే దొంతికి దరఖాస్తులు ఇస్తున్న మహిళలు

నల్లబెల్లి: మేడెపల్లిలో అధికారులను నిలదీస్తున్న మాజీ సర్పంచ్ లావుడ్యా తిరుపతి

వెల్లువెత్తిన ప్రజాగ్రహం

- అస్తవ్యస్తంగా లబ్ధిదారుల ఎంపిక
- జాబితాలో అనర్హులకు చోటు.. అర్హులు ఔట్
- గ్రామ సభల్లో మండిపడుతున్న ప్రజలు
- ప్రత్యేక అధికారులకు వినతి పత్రాల అందజేత
- భారీ పోలీస్ బందోబస్తు మధ్య సభల నిర్వహణ

నర్సంపేట, జనవరి 23: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సభలు నిలదీతలు, నిరసనల మధ్య కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భారోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల ఎంపికలో అనర్హులకు చోటుపై గ్రామస్తులు మండిపడుతున్నారు. గురువారం నిర్వహించిన సభలకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా జాబితాల్లో పేర్లు లేకపోవడంతో ఎక్కడికక్కడ అధికారులను నిలదీశారు. ఇందులో భాగంగా నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి, దాసరిపల్లి, మహేశ్వరం, గుంటూరుపల్లి, పర్శనాయక్‌తండా, ఏనుగల్‌తండాలో సభలు నిర్వహించారు. చంద్రయ్యపల్లిలో జాబితాలోని పేర్లను వెల్లడించడంతో ప్రజలు అధికారుల తీరును ఎండగట్టారు. అధికారులతో వాగ్వాదానికి దిగారు. దాసరిపల్లి, మహేశ్వరంలో అర్హులందరికీ పథకాలు అందించాలని మహిళలు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గ్రామసభలకు హాజరైన అర్హులకు పథకాలు అందించాలని కోరుతూ ప్రత్యేక అధికారులకు వినతిపత్రాలు అందించారు. అదేవిధంగా నర్సంపేటలోని 3, 8, 13, 18, 23వ వార్డుల్లో జరిగిన సభలకు ప్రజలు హాజరై అర్హులకు న్యాయం చేయాలని కోరారు.

నిరసనల మధ్య సభలు

ఖానాపురం: మండలంలోని అయోధ్యనగర్, దబీర్‌పేట, బండమీదిమామిడితండా, భద్రుతండా, బాలుతండాలో గ్రామసభలు నిరసనల మధ్య కొనసాగాయి. భద్రుతండాలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అర్హుల పేర్లు కాకుండా భూమి ఉన్న కాంగ్రెస్ నాయకుల పేర్లు ఎలా వచ్చాయని అధికారులతో బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకోవడంతో కొద్దిసేపు తోపులాట జరిగింది. ఎస్సై రఘుపతి ఇరువర్గాలకు నచ్చజెప్పడంతో శాంతించారు. అయోధ్యనగర్, దబీర్‌పేట, బండమీదిమామిడితండా, బాలుతండాలో ఇందిరమ్మ కమిటీల ముసుగులో కాంగ్రెస్ నేతలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశారని అధికారులను ప్రశ్నించారు. పేరు రాని వారు గ్రామసభలో మళ్లీ దరఖాస్తు చేసుకున్నారు.

రసాభాసగా గ్రామసభలు

వర్ధన్నపేట: మండలంలోని దమ్మన్నపేట, కాట్రాల గ్రామాల్లో జరిగిన గ్రామసభలు రసాభాసగా మారాయి. ఆయా గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసిన అధికకారులు సంక్షేమ పథకాల కోసం ఎంపిక చేసిన వారి జాబితాలను చదివి వినిపించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు లిస్టులో అర్హుల పేర్లు లేవని మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు అధికారులను అడిగే ప్రయత్నం చేశారు. అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడంతో సభలో నిలదీశారు. వెంటనే ఎస్సై చందర్‌తోపాటు జవాన్లు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో సభ రసాభాసగా మారింది. అధికారులకు సమస్యలు తెలుపుతుండగా పోలీసులు అడ్డుకోవడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు వారి అనుచరుల పేర్లను జాబితాలో పొందుపర్చారని ఆరోపించారు.

గ్రామ సభలు.. గందరగోళం

చెన్నారావుపేట: మండలంలోని జల్లి, ఖాదర్‌పేట, పత్తినాయక్‌తండా, లింగాపురం, పుల్లాయబోడుతండా, బోడమాణిక్యంతండాలో నిర్వహించిన గ్రామసభలు గందరగోళంగా మారాయి. జల్లి గ్రామసభకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరు కాగా, ప్రజలెవరూ మాట్లాడకుండా ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నిర్బంధం విధించారు. ఓ మహిళ జాబితాపై ఎమ్మెల్యేను ప్రశ్నించే ప్రయత్నం చేయగా పోలీసులు, కాంగ్రెస్ నాయకులు అడ్డుపడి మహిళను వెనక్కి పంపారు.

జాబితాలోని పేర్లు చదవడమే మావంతు..

నల్లబెల్లి: గ్రామసభల డొల్లతనం బట్టబయలైంది. మేడెపల్లి గ్రామసభలో అధికారులు దరఖాస్తుదారుల పేర్లను చదివి వినిపించారు. వెంటనే మాజీ సర్పంచ్ లావుడ్యా తిరుపతి జోక్యం చేసుకొని పేర్లను చదవడం కాదు.. ఎవరెవరిని ఎంపిక చేశారో చెప్పాలని అధికారులను నిలదీశాడు. దీంతో మండల ప్రత్యేకాధికారి గోవిందరాజన్ స్పందిస్తూ లిస్టును ప్రదర్శించడమే గ్రామసభల ఉద్దేశమని, లబ్ధిదారులను ఎవరు ఎంపిక చేస్తారో తమకు తెలియదని చెప్పడం గమనార్హం. ఇంతమాత్రానికి గ్రామసభ ఎందుకని స్థానికులు అధికారులను ప్రశ్నించారు. దీంతో గ్రామసభ రసాభాసగా కొనసాగింది. రూరల్ సీఐ సాయిరమణతోపాటు పోలీసులు బందోబస్తు చేపట్టారు. గ్రామసభల పేరుతో ప్రజలను మోసం చేయడం సరికాదని మాజీ సర్పంచ్ అన్నారు. అలాగే, ముచ్చింపులలో తమకు దళితబంధు మంజూరు చేస్తామని హామీ ఇచ్చే వరకూ గ్రామసభ ప్రారంభించొద్దని దళితులు భీష్మించుకొని కూర్చోవడంతో తహసీల్దార్ ముప్పు కృష్ణ దరఖాస్తులు అందజేస్తే కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.

ఓట్ల కోసం ప్రజలను మభ్యపెడుతున్నారు..

నెక్కొండ: దరఖాస్తుదారులను మభ్యపెట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభల పేరిట డ్రామా చేస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను ప్రకటించి అధికారులు సభ నుంచి వెళ్లాలంటూ మడిపెల్లిలో గిరిజనులు నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లు ఎవరికి మంజూరయ్యాయో ప్రకటించాలని తహసీల్దార్ రాజ్‌కుమార్, అధికారులను ప్రజలు నిలదీశారు. అధికారులు ఫైనల్ జాబితాను ఎందుకు ప్రకటించడం లేదని, దరఖాస్తుదార్ల పేర్లు చదవడం ఏంటని, సర్వే ఎందుకు చేసినట్లు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే, సూరిపల్లి గ్రామసభలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌తోపాటు అధికారులు పేర్లు చదువుతుండగా ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ నగేశ్ నిలదీశారు. దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు జాబితాలో లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హుల పేర్లు ఉండడంపై ప్రజలు అధికారులను నిలదీశారు. పెద్దకోర్పోలులో జరిగిన గ్రామసభలో డీఆర్డీవో కౌసల్యాదేవి పాల్గొని ఇది ఫైనల్ జాబితా కాదని తెలిపారు. అధికారులు సేకరించిన సమాచారాన్ని మాత్రమే గ్రామసభల్లో ప్రజల ముంగిట ఉంచుతున్నామని చెప్పారు. అయితే, అర్హుల పేర్లు జాబితాల్లో గల్లంతుపై అధికారులను ప్రజలు నిలదీశారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ ఎప్పుడు చేస్తారని డీఆర్డీవోను రైతులు ప్రశ్నించారు.

ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

సంగెం: గ్రామ సభల్లో గుర్తించిన లబ్ధిదారుల వివరాల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆమె తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. అర్హులను మాత్రమే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. కాగా, సంగెం మండలం కుంటపల్లి గ్రామసభలో లొల్లి జరిగింది. ఏఈవో వ్యవసాయ భూముల జాబితాను చదువుతుండగా, రైతు ఆకుల రాజయ్య మాట్లాడుతూ వరి నాటు వేసిన తన తమ్ముడిని భూమిని జాబితా నుంచి ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. మళ్లీ దరఖాస్తు ఇవ్వాలని ఎంపీడీవో రవీందర్ సూచించారు.

పథకాల అమలుకు ప్రణాళికలు

పర్వతగిరి: పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్, చౌటపల్లిలో నిర్వహించిన గ్రామసభలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు. జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందొద్దన్నారు. దౌలత్‌నగర్‌కు చెందిన యక్షగాన కళాకారుడు గడ్డం సైదులు అనారోగ్యానికి గురి కాగా, ఎమ్మెల్యే పరామర్శించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని 60 మందికి రూ. 18.14 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

రుణమాఫీ చేయాలని రైతుల డిమాండ్

దుగ్గొండి: సంక్షేమ పథకాల అమల్లో అర్హులను ఎంపిక చేయాలని డీటీ ఉమరాణి సూచించారు. మండలంలోని బొబ్బరోనిపల్లిలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గత ఎన్నికలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, రైతులందరికీ రుణమాఫీ పూర్తిగా చేయాలని, సన్న ధాన్యానికి పెండింగ్ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. మందపల్లిలో లబ్ధిదారుల ఎంపిక జాబితాపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య వాదోపవాదాలు జరిగాయి.

అడ్రస్ లేని దరఖాస్తులపై నిరసన

పోచమ్మమైదాన్/వరంగల్‌చౌరస్తా/ఖిలావరంగల్/కాశీబుగ్గ: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడం, గతేడాది ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తుల మాటేమిటని బీజేపీ నాయకులు అధికారులను నిలదీశారు. వరంగల్ 21వ డివిజన్‌లో జరిగిన వార్డు సభలో ప్రభుత్వం తీరుపై పలువురు నాయకులు నిరసన తెలిపారు. ఎంతో ఆర్భాటంగా ప్రజాపాలన పేరుతో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు అంటూ తీసుకున్న దరఖాస్తులు ఎటుపోయాయని ప్రశ్నించారు. రేషన్‌కార్డుల కోసం ఎంతమంది వద్ద దరఖాస్తులు తీసుకున్నారు.. ఇప్పుడు ఎంతమందికి కార్డులు మంజూరు చేస్తున్నారో చెప్పాలంటూ నిలదీశారు. వరంగల్ 27వ డివిజన్ పరిధిలోని గోవిందరాజస్వామి ఆలయ ఆవరణలో మున్సిపల్ శాఖ డీఈ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించారు. ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు జాబితాలో లేవని అర్హులు వాపోయారు. మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు ఫారాలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. కావాలనే అధికారులు, నాయకులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్‌లోని ఏసిరెడ్డినగర్ కమ్యూనిటీ హాలులో వార్డు సభ నిర్వహించారు. స్లమ్ ఏరియా కావడంతో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా తరలివచ్చి దరఖాస్తు చేసుకున్నారు. వరంగల్ 3, 18వ డివిజన్‌లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. 3వ డివిజన్‌లోని పైడిపల్లి, 18వ డివిజన్‌లోని ప్రతాపునగర్ అంబేద్కర్ భవనంలో గ్రామసభ నిర్వహించారు.

వార్డు సభా.. కాంగ్రెస్ సభా?

కరీమాబాద్: వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు డివిజన్లలో గురువారం వార్డు సభలు నిర్వహించారు. అయితే, కాంగ్రెస్ సభలుగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సభా నిర్వాహణలో కాంగ్రెస్ నాయకులు పెత్తనం చెలాయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు సైతం ఏమీ చేయలేక చూస్తూ ఉండిపోతున్నారు. అంతటితో ఆగక తాము కాంగ్రెస్ పార్టీలో సీనియర్లమని ప్రజలకు దరఖాస్తు ఫారాలు అందజేస్తూ కుర్జీల్లో దర్జాగా కూర్చుని ప్రసంగాలు సైతం ఇస్తున్నారు. వారి తీరుతో ఇటు కార్పొరేటర్లు.. అటు అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

కరీమాబాద్: 39వ డివిజన్ జన్మభూమి జంక్షన్‌లో జరిగిన వార్డు సభలో కూర్చున్న కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ: పెద్దకోర్పోలు గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు,

పర్వతగిరి: చౌటపల్లిలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

పోచమ్మమైదాన్: వరంగల్ 21వ డివిజన్‌లో అధికారులను నిలదీస్తున్న బీజేపీ నేతలు

వరంగల్‌చౌరస్తా: 27వ డివిజన్‌లో దరఖాస్తుల కోసం ఎగబడుతున్న ప్రజలు

దివ్యాంగుల ఉపాధి, పునరావాస పథకం

పోచమ్మమైదాన్, జనవరి 23: దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన పొంది ఇతరుల వలే సాధారణ జీవనం గడిపేందుకు, అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని, జీవనోపాధి పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగుల ఉపాధి, పునరావాస పథకం ప్రవేశపెట్టినట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ఈ పథకం కింద జిల్లాకు 13 యూనిట్ల ద్వారా రూ. 6.50 లక్షలు మంజూరు చేశారని, ఆన్‌లైన్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. 40 శాతం పైన దివ్యాంగత్వం, 21 నుంచి 55 ఏళ్లలోపు వయస్సు కలిగి, ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల లోపు ఉండాలని సూచించారు. వెబ్‌సైట్‌లో ఫిబ్రవరి 2లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బావిలో పడి వృద్ధుడి మృతి

నల్లబెల్లి, జనవరి 23: బావిలో దూకి వృద్ధుడు మృతి చెందిన ఘటన నల్లబెల్లి మండలంలో జరిగింది. ఎస్సై గోవర్ధన్ కథనం ప్రకారం.. రంగాపురం గ్రామానికి చెందిన కాల్వ మల్లారెడ్డి(80) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మతిస్థిమితం కోల్పోయిన అతడు గురువారం తెల్లవారుజామున ఇంట్లో నుంచి బయటకు వెళ్లి సమీపంలో ఉన్న పాడుబడిన బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆరెపల్లి రైతుల వినూత్న నిరసన

కాశీబుగ్గ, జనవరి 23: వరంగల్ 3వ డివిజన్ ఆరెపల్లిలోని రైతులు గురువారం వినూత్నంగా నిరసన తెలిపారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఆరెపల్లిలోని ఆయన విగ్రహానికి రైతులు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ భూములను ఇన్నర్ రింగ్‌రోడ్డు నుంచి కాపాడాలని కలెక్టర్‌తోపాటు ప్రజాప్రతినిధులు, జిల్లా ఇన్‌చార్జి మంత్రికి వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదని ఆరోపించారు. కార్పొరేటర్ సంస్థలు, బడా బాబులకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. రైతులు, ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే ఇన్నర్ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు ముక్కెర రాములు, బుద్దె గణేశ్, ప్రశాంత్, కమలాపురం సుధాకర్, జితేందర్, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

చంద్రబోస్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న రైతులు

గ్రామసభలో ప్రత్యేకాధికారి బీఆర్ఎస్‌పై విమర్శలు

- గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు లేదని వ్యాఖ్యలు
- బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ధర్నా నిర్వహించిన గ్రామస్తులు
- ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకుడిపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి

లింగాపురంలో రోడ్డుపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నారావుపేట, జనవరి 23: వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామ సభలో మండల ప్రత్యేకాధికారి బాల కృష్ణ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఆ సమయంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. దీంతో గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ప్రత్యేకాధికారి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై అధికారితో మాట్లాడుతున్న బీఆర్స్ నాయకుడు అజ్మీరా కిషన్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి దిగారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరుగగా పోలీసులు అడ్డుకున్నారు. ప్రత్యేకాధికారి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని మాజీ ఎంపీటీసీ పసునూటి రమేశ్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు జోక్యం చేసుకొని ధర్నాను విరమింపచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ప్రభుత్వం 6లక్షల 50వేల రేషన్ కార్డులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఆగ్రహం, వ్యతిరేకత నుంచి తప్పించుకోవడానికే ఇందిరమ్మ పథకాల పేరుతో నాటకం ఆడుతున్నారని అన్నారు. పథకాల ఆశ చేపి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.

పోలీసుల నిర్బంధంలో జల్లి గ్రామసభ

జల్లి గ్రామసభకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరు కాగా, ప్రజలు ఎవరూ మాట్లాడకుండా పోలీసులు నిర్బంధం విధించారు. అర్హుల జాబితాపై ఎమ్మెల్యేను ఓ మహిళ ప్రశ్నించగా పోలీసులు, కాంగ్రెస్ నాయకులు అడ్డుపడి వెనక్కి పంపించారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

ఖిలావరంగల్, జనవరి 23: ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటాలు చేస్తామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసుమాధవి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కలెక్టరేట్ ఎదుట గురువారం సీఐటీయూ అనుబంధ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశ వర్కర్లకు రూ. 18 వేలు ఫిక్స్‌డ్ వేతనం ప్రకటించే వరకూ పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.